


2014 డిసెంబర్ 28

హృదయ సింహాసనాధికారి పిల్లవాని యొక్క 'నా బాబా' తో ఆత్మిక సంభాషణ

స్మృతికి రావలసిన మొదటి విషయము

నేను నా కళ్ళు తెరిచిన మొదటి క్షణం, నేను ఒక ఆత్మ అని భావిస్తాను: నేను మధురమైన ఇంటి నుంచి, ఈ ప్రపంచానికి ప్రకాశం యొక్క వెలుగులు ఇవ్వడానికి వచ్చాను.

నేను ఎవరు?

నేను ఈశ్వరీయ పరివారం యొక్క పిల్లవాడిని మరియు బాబా యొక్క హృదయ సింహాసనంపై కూర్చున్నాను. నేను ఈ ఆత్మిక పరివారంలో సభ్యుడిని, అందువలన బాబా యొక్క హృదయంలో కూర్చున్నాను.

నేను ఎవరికి చెందుతాను?

బాబా తో ఆత్మ యొక్క సంభాషణ:

మధురమైన బాబా.. గుడ్ మోర్నింగ్..

నా బాబా! మీకు ఎంతోమంది పిల్లలున్నారు, మేము అందరం హృదయంలో కూర్చున్నామని నాకు తెలుసు. నేను ఎవరితో పోటీ పడవలసిన అవసరం లేదు, ఎందుకంటే మా అందరికి మీ హృదయంపై సమానంగా అధికారం ఉంది. బాబా, మీ

హృదయం ఎంత విశాలమైనదంటే మేమందరం అందులో ఉన్నా, ఇంకా ఇతరులకి స్థానం ఉంటుంది.

అత్మతో బాబా యొక్క సంభాషణ:

మధురమైన పిల్లవాడా..లేచి నాతో కుర్చో...

నీవు ఎప్పుడైతే 'నా బాబా' అంటావో, నేను నిన్ను హృదయ సింహాసనం మీద కూర్చోబెట్టి స్వరాజ్యాదికారిగా చేస్తాను మరియు నీవు రాజుగా తయారవుతావు. ఈ సింహాసనం నిన్ను ఆజ్ఞాపించేవాడిగా చేస్తుంది. పిల్లలైన మీరు రాజతిలకం మరియు రాజ్య సింహాసనం లభించిన ఉత్సవం జరుపుకుంటున్నారు. ఈ సింహాసనం యొక్క స్మృతి ద్వారా సర్వ విఘ్నాలను సహజంగా దాటివేస్తావు.

ప్రేరణ పొందుట:

నా మనస్సులో భౌతిక అలోచలను తీసివేసి.. మనస్సును శాంతి సాగరుడైన.. బాబా మీద ఏకాగ్రం చేస్తాను... బాబా నుంచి సేవ కొరకు పవిత్రమైన, ప్రేరణ కలిగించే సంకల్పాలను పొందుతున్నాను.

బాబా నుంచి వరదానములను పొందుట:

సూక్ష్మ వతనంలో నా ఫరిస్తా స్వరూపాన్ని ధారణ చేస్తున్నాను.. బాబా యొక్క ప్రియమైన, పవిత్రమైన మరియు శక్తివంతమైన దృష్టి ద్వారా బాబా నాకు వరదానాలు ఇస్తున్నారు.

"సుఖ దేవులైన... సుఖ సాగరుని పిల్లలారా.. " అని సంగమయుగంలో పిల్లలైన మీ యొక్క గాయనం ఉంది. మీ నమ్రత ద్వారా నలువైపులా ఆత్మిక సంతోషం యొక్క ప్రకాశాన్ని వ్యాపింపచేస్తున్నారు. ఈ ప్రకాశం మీ సంపర్కంలోకి వచ్చిన సర్వ ఆత్మలకు

అంతరంగిక సౌందర్యం యొక్క ప్రకాశాన్ని అందిస్తుంది మరియు నీవు సర్వ రచన యొక్క ప్రియంగా తయారవుతున్నావు.

బేహద్ సూక్ష సేవ (చివరి 15 నిమిషాలు..)

నేను పై వరదానాన్ని దాతగా అయ్యి ఈ ప్రపంచానికి ఇస్తున్నాను. నేను ఈ వరదానాన్ని బాబా నుంచి తీసుకుని ఈ మొత్తం ప్రపంచానికి నా శుభ సంకల్పాలతో బహుమతి రూపము లో ఇస్తున్నాను... నా ఫరిస్తా స్వరూపంలో ఈ భూప్రపంచాన్ని చుట్టి వస్తూ అత్మలందరికి ఈ వరదానాన్ని ఇస్తున్నాను.

నిద్రకు ఉపక్రమించే ముందు:

నేను శబ్దానికి అతీతమైన స్తితిలో స్తితమౌతున్నాను. నేను మానసికంగా కాని, భౌతింగా కాని ఎవరికీ ఆకర్షితం కాలేదు కదా అని పరిశీలించు కుంటున్నాను. నేను ఎవరితోనైన అగౌరవంగా ప్రవర్తించానా? అని చెక్ చేసుకుంటున్నాను. ఒక వేళ అలా చేసి వుంటే బాబాకి చెబుతున్నాను. ఏవైనా భౌతిక ఆకర్షణలకు లేదా స్వార్ధ ప్రయోజనాలకు లోను కాలేదు కదా? నేను చేసిన కర్మలను చార్ట్ లో రాసి 30 నిమిషాల యోగం ద్వారా ఆ కర్మల యొక్క ప్రభావాన్ని తొలగిస్తున్నాను. నేను శుద్ధమైన మరియు నిర్మలమైన హృదయంతో నిద్రిస్తాను.